క్లుప్తంగా

ఉచిత కంటివైద్య శిబిరం



మక్తల్: పట్టణంలోని గురువారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్యశిబిరం విజయవంతమైంది. శిబిరంలో 120మందికి పరీక్షలు నిర్వహించగా 30 మంది రోగులకు ఆపరేషన్ నిమిత్తం పాలమూరు రాంరెడ్డి కంటి ఆస్పత్రికి తరలించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు డిస్ట్రిక్ కో–ఆర్డినేటర్ అంబాదాస్‌రావు, డివిచారి, శ్రీనివాసులు, కట్ట వెంకటేష్, పృధ్వీరాజు, సత్యాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఎస్‌ఎఫ్‌ఐ వినతిపత్రం

నారాయణపేట రూరల్: జిల్లా శిశు సంక్షేమశాఖ అధికారిగా ఉన్న వేణుగోపాల్‌రావు ఎన్నో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నాడని, అలాంటి వ్యక్తి తిరిగి జిల్లాకు రావాలని పైరవీలు చేస్తున్నారని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు మోహన్ విమర్శించారు. గురువారం కలెక్టరేట్ ఏఓ సుజాతను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ.. అవినీతి, అక్రమాలతోపాటు అనేక ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తి రాజకీయ పలుకుబడితో పాత స్థానంలోకి రావాలని చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని, అలాంటి వ్యక్తి తిరిగి వస్తే జిల్లాకు చెడ్డపేరు వస్తుందని గుర్తుచేశారు. కలెక్టర్ పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి



కోస్గి: ఈ ఏడాది కొత్తగా పట్టా పాసు బుక్కులు పొందిన రైతులతోపాట గతంలో తమపేర్లు నమోదు చేసుకోని వారు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓ నరేందర్ సూచించారు. ఈ మేరకు గురువారం గుండుమాల్ మండల పరిధిలోని బోగారం క్లస్టర్ పరిధిలోని గ్రామాల్లో అర్హులైన రైతుల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఆధార్ కార్డు, పట్టా పాస్‌బుక్, నామిని ఆధార్ జిరాక్స్‌లతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓతోపాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కోయిల్‌సాగర్ నీటిని మళ్లించాలి



మరికల్: తీలేర్ లింక్ కెనాల్ నుంచి మరికల్ పెద్ద చెరువులోకి రావాల్సిన కోయిల్‌సాగర్ నీటిని చెరువులోకి మళ్లించాలని బీజేపీ నాయకులు రాజేష్, బాల్‌రెడ్డి, నరేష్‌గౌడ్ అన్నారు. వృథాగా పోతున్న కోయిల్‌సాగర్ నీటిని గురువారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెద్ద చెరువులోకి వస్తున్న నీరు అలుగు వద్ద కల్వ మరమ్మతులు చేయకపోవడంతో నీరంత బయటకు పోతుందన్నారు. గత నాలుగు రోజుల నుంచి నీరు వృథాగా పోతున్న నీటిని చెరువులోకి మళ్లించాలనే ప్రయత్నం అధికారులు చేయడం లేదన్నారు. దీంతో చెరువు ఏలా నిండుతుందని వారు అధికారులను ప్రశ్నించారు. ఆయకట్టు రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మహబూబ్‌నగర్ రోడ్డుపై నుంచి పొలాల్లో వృథాగా పోతున్న కోయిల్‌సాగర్ నీటిని వెంటనే చెరువులోకి మళ్లించాలని వారు అధికారులకు సూచించారు.

కోర్టు భవనం కోసం స్థల పరిశీలన

మక్తల్: నియోజకవర్గ కేంద్రంలో కోర్టు కోసం భవనాలు, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, మహిళా సమాఖ్య భవనాలను జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ కోర్టు జడ్జి మహ్మద్ అబ్దుల్‌రఫీ, సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ పరిశీలించారు. అనంతరం జడ్జిలను పలువురు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు, నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కొత్తకోట రూరల్: ఆదర్శ పాఠశాలలో అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు భోజన సమయంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలు నెలకొల్పి 12ఏళ్లు కావస్తున్నా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయారు. తక్షణమే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, రెండో దశలో నియామకం అయిన ఉపాధ్యాయులకు నేషనల్ సర్వీస్ కల్పించాలని డిమాండ్ చేశారు.

మహిళలపై అనుచిత వ్యాఖ్యలు తగవు

నారాయణపేట రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి మహిళా ప్రజాప్రతినిధులపై అనుచితంగా మాట్లాడటం సరికాదని బీఆర్‌ఎస్ పట్టణ, మండల అధ్యక్షుడు విజయ్‌సాగర్, వేపూరిరాములు విమర్శించారు. స్థానిక శ్రీ సత్యనారాయణ చౌరస్తాలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేసి కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. మహిళా ప్రజాప్రతినిధులను అగౌరవ పర్చడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో గురులింగప్ప, కన్నజగదీష్, సుదర్శన్‌రెడ్డి, గట్టురఘు, సురేందర్, వెంకట్రాములు, రాంరెడ్డి, లక్ష్మన్, శేఖర్, శ్రీను, అనిల్, అప్పి, లక్ష్మణ్, రఘు పాల్గొన్నారు.

మక్తల్: బీఆర్‌ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునిత లక్ష్మారెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ గురువారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో మండల బీఆర్‌ఎస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. నల్లబ్యాడ్జీలు ధరించి చౌరస్తాలో సీఎం రేవంత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మహిళా ప్రజాప్రతినిధులను అగౌరవ పర్చడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చిన్న హన్మంతు, కౌన్సిలర్లు అన్వర్, మొగులప్ప, ఎల్లారెడ్డి, మాజీ సర్పంచు గోవర్ధన్‌రెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, , కుమ్మరి రవి, శివారెడ్డి, ఈశ్వర్, అనిల్‌కుమార్, శ్రావణ్ కుమార్, జుట్లసాగర్ పాల్గొన్నారు.

మరికల్: బీఆర్‌ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునిత లక్ష్మారెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ గురువారం జాతీయ రహదారిపై మండల బీఆర్‌ఎస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. నల్లబ్యాడ్జీలు ధరించి చౌరస్తాలో సీఎం రేవంత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుపతయ్య, రామస్వామి, శేఖర్, ప్రకాష్‌శెట్టి, నారాయణ, మతిన్, వీరరాఘవరెడ్డి, జగదీష్, నర్సింహులు, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.



మక్తల్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కోస్గి: అసెంబ్లీలో సీఎం రేవంత్ బీఆర్‌ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ సీఎం దిష్టి బొమ్మల దహనం కోస్గిలో రసాబసాగా మారింది. ఈ మేరకు జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ శ్యాసం రామకృష్ణ, కౌన్సిలర్ జనార్దన్‌రెడ్డి, నాయకులు వెంకట్‌నర్సింహులు, కోనేరు సాయప్ప, హన్మంతు, బుగ్గప్ప స్థానిక శివాజీ చౌరస్తాలో ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. ఈ మేరకు.. సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నిస్తుండగా ఎస్‌ఐ బాలవెంకటరమణ తనసిబ్బందితో అక్కడికి వచ్చి వారిని అడ్డుకున్నారు. దిష్టిబొమ్మను బీఆర్‌ఎస్ నాయకుల చేతిలో నుంచి బలవంతంగా లాక్కొని స్టేషన్‌కు తరలించారు. దీంతో పోలీసులు, బీఆర్‌ఎస్ నాయకులకు మధ్య స్వల్ప వాగ్వివాదం చోటుచేసుకుంది.

ధన్వాడ: బీఆర్‌ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునిత లక్ష్మారెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ మండల బీఆర్‌ఎస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు సునిల్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుధీర్‌కుమార్‌రావు, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేటలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



మరికల్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు



ధన్వాడలో..

సుప్రీంకోర్టు తీర్పుపై సంబరాలు



నారాయణపేటలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



మరికల్‌లో..



ఊట్కూరులో..

నారాయణపేట రూరల్: సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకమని, ఈ విజయం మాదిగల 30 ఏళ్ల వర్గీకరణ పోరాట ఫలితమని మాదిగ ఉద్యోగుల సమైఖ్య ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు సీ.వెంకటయ్య అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో నిర్వహించిన సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. వర్గీకరణ రిజర్వేషన్ అమలుకు కృషి చేసిన ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు.

– ఎమ్మార్పీస్, అబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ర్యాలీగా వెళ్లి అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో కారెప్ప, మహేష్, బాలరాజు, ఈశ్వరమ్మ, అశోక్, ఆనంద్ పాల్గొన్నారు.

మరికల్: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో గురువారం మండల బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో సంబరాలను నిర్వహించారు. ఈ మేరకు.. మందకృష్ణ మాదిగ చేసిన పోరాటాల కృషి వల్లే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, రాజేష్, నరేష్‌గౌడ్, వేణు, చెన్నయ్య, మోహన్‌రెడ్డి, శ్రీను, రమేష్, నిఖిల్, సురేందర్, తిర్మలేష్, బాలయ్య పాల్గొన్నారు.

కృష్ణా: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో గురువారం కేఎన్‌పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుడెబల్లూర్ వెంకటేష్, తిమ్మప్ప పాల్గొన్నారు.

ఊట్కూరు: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు స్పందించడంపై గురువారం మండలంలోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణమాదిగ చిత్రపటానికి అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు కొండన్ భరత్ కుమార్, నర్సింగప్ప, నారాయణ, హన్మంతు, కొండన్‌గోపాల్, తిమ్మప్ప పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

కోస్గి: పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ముట్టడించారు. ఈ మేరకు స్థానిక శివాజీ చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు.. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ మాట్లాడుతూ.. గతంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం విద్యారంగాన్ని నిధులను పెంచాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నభోజనం పథకాన్ని అమలు చేయాలన్నారు. గ్రామాలకు సరిపడా బస్సులు నడిపి విద్యార్థులకు ఉచిత పాస్‌లు ఇవ్వాలన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ శ్రీనివాసులుకు అందించారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు గౌస్, జిల్లా నాయకులు వెంకటేష్, విజయ్, మహేష్, మహిపాల్, రాజు, సురేష్, రాధిక, శివలిల పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న నాయకులు

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం



ఊట్కూరులో తల్లిపాల వారోత్సవాలలో పాల్గొన్న అధికారులు



మాగనూర్‌లో..



ఉందేకోడ్‌లో..

ఊట్కూరు: మండలంలోని అంగన్‌వాడీ, వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో గురువారం ఘనంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ మేరకు.. చిన్నారులచే ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో డా భవాని మాట్లాడుతూ.. తల్లిపాలు చిన్నారులకు అమృతం లాంటిదని అన్నారు. పుట్టిన ఆరునెలల వరకు శిశువుకు తల్లిపాలు మాత్రమే తాపాలని ఆమె తెలిపారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని అన్నారు. బాలింతలు, గర్భిణులు ఆకుకూరలు, గుడ్లు, మొలకెత్తిన విత్తనాలను విధిగా భుజించాలని వారు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, వైద్య సిబ్బంది విజయ్‌కుమార్, నర్సింహులు, శివమ్మ పాల్గొన్నారు.

మాగనూర్: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని అంగన్‌వాడీ టీచర్ లలితమ్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్తపల్లిలో చిన్నారులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలన్నారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు. ఆరు నెలలు వరకు బిడ్డకు తల్లిపాలు అందించడం ఎంతో శ్రేయస్కరం అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నిర్మలమ్మ, శాంతమ్మ, ఆశాకార్యకర్తలు అంజమ్మ, శరణమ్మ తదితరులు పాల్గొన్నారు.

నర్వ: తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి, రోగనిరోధక శక్తిని పెంచేలా చేస్తాయని డా కృష్ణప్రియ అన్నారు. గురువారం ఉందేకోడ్–3 అంగన్‌వాడీలో నిర్వహించిన తల్లిపాలవారోత్సవాల సందర్భంగా ఆమె పాల్గొన్నారు. ఈ మేరకు.. తల్లిపాల విశిష్టతపై వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అనురాధ, ఏఎన్‌ఎం నర్సమ్మ, ఆశాకార్యకర్త శివలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



మాగనూర్: మండల పరిధిలోని అడవిసత్యారంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని గురువారం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొప్పలి వెంకటేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎనుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడిగా డీలర్ జోగు నర్సింహులు, ఉపాధ్యక్షుడిగా దేవాపోల లచ్చప్ప, ప్రధాన కార్యదర్శిగా గుంటపోల రంగప్ప, కోశాధికారిగా బోడి తిమ్మప్ప, యూత్ అధ్యక్షుడిగా రాము, కుర్మప్పను ఎన్నుకున్నట్లు తెలిపారు. వారు మాట్లాడుతూ.. మాదిగల ఐక్యపోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కెనాల్ మరమ్మతు పనులు ప్రారంభం



మాగనూర్: మండల పరిధిలోని సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కుడి లోలెవల్ కెనాల్ మరమ్మతు పనులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు గురువారం ప్రారంభించారు. ఈమేరకు.. మాజీ వైస్‌ఎంపీపీ తిప్పయ్య మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా కుడిలోలెవల్ కెనాల్ పూడికతో చివరి వరకు నీరు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని రైతులు విన్నవించడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే స్థానిక కాంగ్రెస్ నాయకులకు సూచనలు చేసి ఇటాచీ సాయంతో పూడికతీత పనులు చేపట్టారు. సాగు సమయంలో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సకాలంలో స్పందించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, దండు రాము, వైస్ ఎంపీపీ తిప్పయ్య, దాసరి భీమప్ప, మొగులప్ప, మల్లెపల్లి, రాము, కృష్ణయ్య, నర్సింహ, బస్వరాజు, ఆశప్ప, మైపాల్‌రెడ్డి, ఎల్లాప్ప పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



పేటలో అవగాహన కల్పిస్తున్న కళాబృందం



జాజాపూర్‌లో పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

నారాయణపేట రూరల్ : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ కళాబృందం సభ్యులు జిల్లాలో పలుచోట్ల అవగాహన సదస్సులు నిర్వహించారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులు, సింగారం చౌరస్తాలో వాహనదారులు, జలాల్‌పూర్‌లో ప్రజలతో గురువారం వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ మేరకు.. పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సీజనల్ వ్యాధులు అంటే ఏమిటి, ఎలా వ్యాప్తి చెందుతాయి, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కాచి చల్లార్చిన నీరు తాగాలని సూచించారు. కార్యక్రమంలో కళాబృందం సభ్యులు రవిశంకర్, కిరణ్, నర్సింహ, బాలయ్య, లక్ష్మి, అరుణ, సుగుణ, రాధ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు..

చలికాలంలో అంటువ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశం ఉండటంతో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని జాజాపూర్ జెడ్పీస్కూల్‌లో రాష్ట్రీయ బాలస్వస్థ కార్యక్రమంలో భాగంగా మొబైల్ బృందం సభ్యులు గురువారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ మేరకు.. దంత, చర్మ, వినికిడి తదితర వ్యాధులకు సంబంధించి 130మంది చిన్నారులను పరిశీలించి 30మందికి అవసరమైన మందులు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ స్వాతి, డాక్టర్ శృతి, ఫార్మాసిస్టు అబ్దుల్ ముజీబ్, ఏఎన్‌ఎం అనంతలక్ష్మి, జీహెచ్‌ఎం భారతి, టీచర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు షీటీంపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీటీం పోలీసులు

ధన్వాడ: మండలంలోని గున్ముక్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలపై షీటీం పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బలరాజు, సమీనా అన్నారు. గురువారం మండలంలోని గున్ముక్లలో మహిళ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. మహిళలు, విద్యార్థుల రక్షణ, భద్రత కొరకు షీటీం పని చేస్తుందన్నారు. ఏలాంటి ఆపద వచ్చిన తమకు 1930, 108, 100, 112నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే సమాజంలో బాల్యవివాహాలు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియ వేదింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో చెన్నయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తా..

నారాయణపేట రూరల్: జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో వివిధ మండల జర్నలిస్టు నాయకులతో సమావేశం నిర్వహించారు. స్థానికంగా జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. ఇళ్ల స్థలాలు, రైల్వే పాసుల అంశాలతోపాటు హెల్త్‌కార్డులను అందించడానికి సంఘం పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. మాగనూర్‌లో మృతిచెందిన జర్నలిస్టుకు రూ.లక్ష ఆర్థికసాయం మంజూరైనట్లు తెలిపారు. వివిధ మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

మద్దూరు: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ మేరకు.. మాస్‌లైన్ నాయకులు కొండన్న, యాదగిరి, నర్సింహులు మాట్లాడుతూ.. గత బీఆర్‌ఎస్ పాలనలో డబుల్ బెడ్రూం ఇళ్లు, రేషన్‌కార్డులు, సంక్షేమ పథకాలను ప్రజలను మోసం చేశారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలవికాని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్న నేటికి హామీ అమలును మరిచి పోయిందని గుర్తుచేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రం తహసీల్దార్ మహేష్‌గౌడ్‌కు అందజేశారు. కార్యక్రమంలో మాస్‌లైన్ నాయకులు అంబటి నర్సింహులు, రాములు, మొగులప్ప, బోడ కిష్టప్ప, అంజి, వెంకటయ్య పాల్గొన్నారు.

ధన్వాడ: ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ మేరకు.. నాయకులు సలీం, రాము, కృష్ణయ్య, రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడి ఏడునెలలు గడుస్తున్నా ఆరు గ్యారంటీలు అమలు చేయలేదన్నారు. అనంతరం తహసీల్దార్ సింధుజాకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్వతమ్మ, కథలప్ప, రాములు, తిమ్మన్న, ఆంజనేయులు, పాషా, రాముగౌడ్, శ్రీను పాల్గొన్నారు.



మద్దూర్‌లో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న మాస్‌లైన్ నాయకులు

బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు సన్మానం



ఎక్లాస్‌పూర్‌లో టీచర్లను సన్మానిస్తున్న తోటిఉపాధ్యాయులు



ఊట్కూర్‌లో ఉద్యోగులను సన్మానిస్తున్న అధికారులు



పాథర్చేడ్‌లో

నారాయణపేట రూరల్: మండలంలోని ఎక్లాస్‌పూర్ యూపీఎస్ పాఠశాలలో విధులు నిర్వహించిన సుదర్శన్, అనిత, నిర్మల, మాధవి, సంధ్యారాణి, వందన టీచర్లను గురువారం ఆ గ్రామ సేవాభారతి బృందం సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం శాలువాతో సన్మానించి జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గోవింద్, సేవా సమితి సభ్యులు రాంరెడ్డి, ఇంద్రమ్మ వెంకటయ్య, మధుసూదన్‌రెడ్డి, వెంకటేష్, అశోక్, బాలాజీ, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

– అదేవిధంగా జాజాపూర్ హైస్కూల్‌లో విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన టీచర్లతోపాటు కొత్తగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు గురువారం విద్యార్థులు ఘనంగా సన్మానించారు. విజయ్, మాధవి, శోభారాణి, సురేఖ, విజయ, శ్రీదేవి, శశిరేఖ, నర్సింహ, నర్సింహులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు గురువారం అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. పీఆర్‌ఏఈ జగత్‌చంద్రా, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, అటెండర్స్ రజాక్, అంబరిష్‌లకు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ధనుంజయ్యగౌడ్, ప్రత్యేకాధికారి జీవరత్నం, ఎంపీఓ రాజు, మాజీ సర్పంచ్ సూరయ్యగౌడ్, కార్యదర్శి శ్రీనివాస్‌రావు, కొండన్న, సత్యప్రకాష్ పాల్గొన్నారు.

నర్వ: మండలంలోని పాథర్చేడ్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వర్తించిన సూరం వెంకటేష్‌ను గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ మేరకు.. ప్రస్తుత పాఠశాల హెచ్‌ఎం నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాతో సత్కరించారు. హెచ్‌ఎం ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దండి



మంత్రి జూపల్లికి వినతి పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అమరచింత: మక్తల్ నియోజకవర్గానికి అభివృద్ధిలో ప్రాధాన్యత ఇచ్చి జూరాల ప్రాజెక్టు, చంద్రగఢ్ కోటను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని కోరుతూ గురువారం హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజ్‌గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆయూబ్‌ఖాన్, తులసీరాజ్, వెంకటేశ్వర్‌రెడ్డి, మహ్మద్‌కౌసర్ తదితరులు పాల్గొన్నారు.